
# పెద్ద మేడ

'విద్యార్థి'

"నువ్వదృష్టవంతురాలివే అమ్మాయ్" అని అమ్మలక్కలంతా అంటుంటే కామోసనుకుంది కమల. తన అదృష్టం కళ్లారా చూడబోయే రోజు దగ్గరపడుతోందిగా తొందరేమీ?

"పెద్ద మేడ, వందెకరాల పొలం, లక్షలాస్తి. అంతా దీనదృష్టం. లేకపోతే అంత మంచి పెళ్లి సంబంధం ఏడు జన్మలెత్తినా దొరకదు కాదుటే" అని తల్లి అంటుంటే తెలీని సంతోషం, గర్వం ఉక్కిరిబిక్కిరి చేసేశాయి కమలని. తల్లిని కావలించుకొని పైకెత్తి గిరగిరా తిప్పబోయింది కూడా.



ఉగాది కథల పోటీలో ద్వితీయ బహుమతి పొందిన కథ

"పిచ్చి పిల్ల ఏదొచ్చినా పట్టలేదు" అంది తల్లి.

అలా కమలకి పెళ్లయిపోయింది. లాంఛనాలకీ పెళ్లి ఖర్చులకీ తల తాకట్టు పెట్టాల్సి వచ్చింది కమల తండ్రికి. అయినా ఆయన కమల అదృష్టానికి మురుసుకొంటూనే శలతా కట్టు పెట్టాడు వెనకా ముందాడకుండా. ఆడపెళ్ళివారూ, ఊరివాళ్లూ కూడా అందుకు సంతోషించారు. తమ సంతోషాన్ని పబ్లికున వెల్లడించారు. అందుకు ఆయన కూడా మరింత గర్వించాడనే చెప్పాలి.

అప్పగింతలు పెట్టాల్సిన సమయం వచ్చింది.

సన్నసన్నగా శోకాలు పెట్టి కూతుర్నిలాగో అల్లుడికి అప్పగించేరు ఆమె తల్లిదండ్రులు. కమల కూడా కంట నీరు పెట్టింది గానీ తనకు దక్కిన అదృష్టం గుర్తొచ్చి అంత శోకంలోనూ చిరునవ్వు నవ్వుకొంది.

"పిచ్చి పిల్ల" అనుకున్నారు ఆమె తల్లిదండ్రులు.

★ ★ ★ ★


పెద్దమేడ...

పురానా హవేలీ...

ఊరివాళ్లు దాన్ని చాటుగా 'భూత్‌బంగ్లా' అంటారు.

కమల తన భర్తతో పాటు గుర్రబ్బండిలోంచి దిగి ఆ 'పురాతన కట్టడాన్ని' పరిశీలనగా చూసింది. అత్తవారిల్లు. కాదు కాదు అత్తగారి మేడ.

సాయంకాలం అవుతోంది. చిరు చీకట్లలో, మెరుస్తోన్న ఆకాశం వెలుగులో అదొక చిన్న సైజు



రాజుగారి కోటలా ఉంది. ఆ మేడ చుట్టూ ప్రహరీ గోడ.. పెద్ద గేటు.

ఆ గేటు దగ్గరే ఇద్దరు పాలేర్లు పెట్రోమాక్సు లైట్లు పట్టుకుని నుంచొని ఉన్నారు. కొందరు ముత్తయిదువలు గేటు కడ్డంగా నుంచొని ఉన్నారు. వాళ్ల చేతుల్లో స్టీలు పళ్లేలూ, ఎర్రనీళ్ళూ లాంటివేవో ఉన్నాయి. పట్టు చీరల గరగరలూ, బంగారు నగల జిగేల్ మెరుపులూ, పచ్చపచ్చ తోరణాలూ...

కమలకేమీ అర్థం కావట్లేదు ఆ వాతావరణం. అదంతా కలలాగా తోచిందామెకు.

సాంప్రదాయబద్ధంగా ఆమెను ఆహ్వానించి ఆశీర్వదించారు వాళ్లు.

"అత్త పోరు లేదమ్మాయ్ నీకు. ఇక నువ్వే ఈ ఇంటికి ఆడదిక్కు" అంటున్నారెవరో.

అటు ఇటూ పెట్రోమాక్సు లయిట్లు 'సుఁయ్' మని శబ్దాలు చేస్తుండగా గేటు దగ్గర్నుంచీ మేడ వరకూ నడిచి వెళ్ళింది కమల. వెనకాల ఊరేగింపులా అనుసరించారు ఆడవాళ్ళు.

మేడను సమీపించేలోపే ఎదురొచ్చాడు ఆ ముసలాయన. చేతిలో నల్లగా మెరుస్తోన్న వెండి పొన్నుకర్ర, తెల్ల మీసాలూ, కొత్త బట్టలూ, రుద్రాక్ష మాలా, కళ్ళలో హుందాతనం.

"మామగారూ" అంటూ ఆయన పాదాలని తాకి నమస్కరించింది కమల.

ఆయనేమీ వారించే ప్రయత్నం చేయలేదు. ఏదో చిన్మయానందాన్ని పొందుతున్నట్లు కళ్లు మూసుకొన్నాడాయన రెండు నిముషాలసేపు. తర్వాతే ఆశీర్వదించాడు.

అలా ఆ ఇంటికి కోడలయింది కమల.

కమలకి ముగ్గురు మరుదులు. మామగారికి చాలా కాలం వరకూ సంతానం కలగలేదట. చివరి ప్రయత్నంగా ఊళ్లో రామాలయం కట్టించి, ఊరంతా పందిరేసి, శ్రీరామనవమి ఉత్సవాలని వైభవంగా జరిపిస్తే గానీ సంతాన భాగ్యం కలగలేదట.

అందుకే కమల భర్త పేరు శ్రీరాములయింది.

అతడి తర్వాత ముగ్గురూ మగపిల్లలే. ఒక్క ఆడపిల్లయినా ఉంటే ఇంట్లో లక్ష్మి తిరిగినట్లుండేదని మామగారు భావించారట. కానీ ఏదో తెలీని జబ్బు చేసి అత్తగారు పరమపదించారు. ఇక ఆయన ద్వితీయ కళత్రం మాటే ఎత్తక కొడుకుల్ని పెంచాడు. పని మనుషుల సహాయంతో.

నిజానికి అత్తగారు మలేరియా జ్వరంతో మంచాన పడ్డారనీ, ఇంగ్లీషు మందులు చస్తే వాడనని మామగారు భీష్మించుకున్నందునే, ఎవరెంత చెప్పబోయినా తనకు తెల్సిన మిడిమిడి జ్ఞానంతో కషాయాలు తాగించినందునే ఆమె 'హరీ' మందనీ కమలకు తెల్సింది.

ముసలాయనకు బోల్డు చాదస్తముందని కమలకు సాయంగా ఉండే ముసలి పనిమనిషి ముందే హెచ్చరించింది. ఇప్పటికీ ఇంగ్లీషు మందులన్నా, చదువులన్నా మండిపడతాడట.

కమల భర్త ఏదో వానాకాలం చదువులతో ముగించాడు.

అయితే అతడు తన తమ్ముళ్లను బాగా చదువుకోమని ప్రోత్సహించాడు. అతడి పట్టుదల మూలంగానే పెద్ద తమ్ముడు ఉత్తరప్రదేశ్‌లో ఎంబీయే చదువుతున్నాడు. రెండో తమ్ముడు దగ్గరలోనే డిగ్రీ చదువుతూ హాస్టల్‌లోనే ఉంటున్నాడు.

మూడోవాడూ అంటే చివరి తమ్ముడు మాత్రం జులాయిగా తిరుగుతుంటాడు.

ఇంట్లో మామగారూ, భర్తా, చిన్న మరిదీ ముగ్గురూ మగవాళ్ళయిపోయారు. ఒక మరదలు ఉండుంటే బావుండునే అని కమల కూడా తలపోసింది. అన్నింటికీ ఆ ముసలి పనావిడే ఆధారమవుతోంది. ఎవరికి ఏ కూర ఇష్టం, ఏరోజేది వండాలి, బంధువులెవరెవరు? ఎవరెలాంటివాళ్లు లాంటివి ఆమెతో చెప్పించుకోవాల్సి వస్తుంది.

మామగారికి జొన్నన్నం, ఘాటుగా చారూ రెండు కూరలూ, మజ్జిగలోకి కర్వేపాకూ, కొత్తిమీరా ఇరవయ్యేళ్లుగా ఆయన ఒక్క పిండివంటయినా ముట్టుకోలేదట. 'మీ తిండిలో ఏముందిరా అబ్బాయ్. ఉత్త వరి గడ్డి' అని పెదవి విరుస్తాడాయన.

భర్తకి ప్రత్యేకమయిన వంటకాలేమీ అవసరం లేదు. ఎలాగున్నా సర్దుకుపోతాడు.

చిన్న మరిదికి రెండు రోజులకోసారయినా కోడి కూర కావాలి. అతడు రోజూ ఉత్తి కోడినే తినేయగలడు. కానీ వండి వార్చేందుకెవరూ లేకపోయె [ఇంతవరకూ] అనలతడు కోడి కోసమే పెళ్లి చేసుకుందామనుకున్నాడు. భార్యతో వండించుకో వచ్చని. కానీ ఇంకా ఇద్దరు అన్నలు అడ్డంగా ఉండిపోయేరు.

పెద్ద మేడ వెనకాల వంటిల్లుంది. పెంకులతో కట్టించారు దాన్ని. ఇంకా కట్టెల పొయ్యే. మామగారికి ఇంగ్లీషువాడి గ్యాసుపొయ్యి అంటే పడదు. దానిపై వండితే జొన్నకూడు గ్యాస్ కంపు కొడ్తుందట. కళ్లలోంచి నీళ్లు కారుతుండగా పెద్ద ఊదుడు గొట్టంతో ఊపిరాగిపోయేట్లు ఊదుతుంటుంది కమల. కట్టెలెంతకీ అంటుకోవు.

ఆమె చేతికింద ముగ్గురు ఆడవాళ్ళు ఉన్నారు సాయం కోసం. అందులో ముసలిదొకటి.

అయినా అందరు కొత్తకోడళ్లలాగే పని తప్పించుకొనే ప్రయత్నం చేయక ఇంటిల్లిపాదికీ సేవ చేసి అందరి మెప్పూ పొందాలని చూస్తోంది కమల.

ఎందుకనో మామగారు తనపై చాదస్తాలు రుద్దేందుకు ప్రయత్నించటంలేదు. ఇంట్లో తన నొక్కత్తినే ఆయన గౌరవిస్తున్నట్లు కనపడింది.తనకు మాత్రం మినహాయింపు దొరికింది - ఆయన చాదస్తాల నుండీ ఆయన కేదన్నా లోపం కనిపించినా పని వాళ్ళను కేకలేస్తున్నాడు తప్ప తనని పల్లెత్తు మాటనటంలేదు.

వంట నూర్పిళ్ళ సమయం. కుప్పలు దించుతున్నారు పొలాల్లో.

భర్త భుజ స్కంధాలపై దాదాపు ఎనభై ఎకరాల వరి పంట నూర్పాల్సిన పని పడింది. ఊపిరి సలపనంత హడావిడి. కుప్పల దగ్గర పడుకునే పాలేర్లకీ, భర్తకీ ఇంటి నుంచే భోజనాలు వెళ్తున్నాయి. కమల వంట పనులతో సతమతమవుతోంది. కాఫీలు, టిఫిన్ కోసం ఉప్మా, ఇడ్లీ, భోజనం, పులిహోర, వగైరాలన్నీ వండి వార్చాలి.

అలా తన వంట సామ్రాజ్యంలో ఏకఛత్రాధిపాలన చేస్తుండగా... ఓ రోజు తన భర్త గబగబా వంటింట్లో కొచ్చేడు.

"నేను చావలేను. నా వల్ల కాదు. నేనేమన్నా యంత్రాన్నా. కాదంటే కాదు. నా వల్ల కానే కాదు" అన్నాడు రొప్పుతూ.

అతడికి బనీను చెమటతో తడిసి ఉంది. వళ్లంతా వరి గడ్డి నుంచి రేగి, దువ్వ. చూస్తుంటేనే కమలకి భర్తపై జాలి కలిగింది. అప్పటికి నాలుగు రోజు లవుతోంది తామిద్దరూ ఒకరి నొకరు చూసుకుని.

గబగబా వేడి నీళ్లు తోడి స్నానాల గదిలో పెట్టింది.

శ్రీరాములు హడావిడిగా స్నానం ముగించి వరుగెత్తుతున్నట్టు పడక గదిలోకి పోయి లోపల గడియ పెట్టేసుకుని వొగర్చుకుంటూ మంచ మెక్కేడు. కమల కాఫీ కలుపుదామని పొయ్యి ఊదుతోంది.

ఒక నిముషం తేడాతో ముసలాయన 'టక్కు టక్కు' మని పొన్ను కర్ర ఆకించుకుంటూ వచ్చేడు.

''ఏడీ వీడు. వెధవాని. వెధవన్నర వెధవ. ఏమే అమ్మాయ్. అడదాన్లా పక్క మీద తొంగున్నాడా వీడు'' అన్న కేకలు వినిపించాయి.

మామగారి గొంతు విని కమల పరిగెత్తుకుంటూ తమ గది వరకూ వెళ్లింది.

ముసలాయన కర్ర పెట్టి తలుపులను దబదబా బాదాడు.

''రారా జెష్ట వెధవా! బయటికి తగలడు.''

''ఏమయింది మామయ్యా''!

''అవటాని కేముందమ్మా! పాతి కెకరాలు నూర్పామో లేదా వీడు మంచ మెక్కేశాడు. అక్కడికే అంత పాలేర్లే చూసుకొంటున్నారుగా. వీడి పనల్లా చూస్తూ కూచోటమేగా. దానికే అలిసిపోయాడా? రేయ్! బయటకు తగలడరా గాడిదా''

అదురుతున్న తలుపుల వైపు చూస్తూ లోపల దాక్కొని ఉన్న భర్త పరిస్థితిని ఊహించుకో గలిగింది కమల. ఎంతసేపటికీ శ్రీరాములు బదులు పలకక పోయేసరికి తిట్టీ తిట్టీ అలిసిపోయిన ముసలాయన తన ప్రయత్నాన్ని విరమించుకొన్నాడు. బయట పురి కట్టే పనిలో ఉన్న పాలేర్లిద్దరి దగ్గరకూ పోయి కొడుకుని ఆడిపోసుకున్నాడు కాసేపు.

తన పొడుగు చేతుల చొక్కాను పైదాకా మడిచి జబ్బలు చరిచాడు. కండలు పొంగించి చూపించాడు. అయినా వృద్ధాప్య ప్రభావం వల్ల కండలు వేలాడుతున్నాయి తప్ప బిగువుగా లేవు.

''చూశార్రా. నా కిప్పుడు డెబ్భయి వస్తోందిరా. దేని కయినా జబ్బ సత్తు ఉండాలిరా. జబ్బ సత్తువ. మరో ముప్ఫయ్ వచ్చేసరికి తిన్నగా శ్మశానానికే. మీ వయసుకి నేను కొండల్ని నుగ్గు చేసేవాడిని. మావాడు చూశార్రా. అజమాయిషీ ఊర్కే చూస్తూ కూచోవటమే. దానికే ఏడుస్తున్నాడు. వాడికింకా ముప్ఫయి రాలేదు. ఛై ఛై. చూశార్రా జబ్బ సత్తు ఉండాల్రా. వరి గడ్డి తిని టీలూ, కాఫీలూ, టిఫిన్లతో బతికితే అంతేన్రా. మీ బతుకులు అంతేన్రా.''

''కాదండయ్యా గోరూ''

''అవునండయ్యగోరూ''

''మీ కాలం ఎక్కడా మా కాలం ఎక్కడా''

''మీ పుష్టీ సత్తువా ఇప్పటి తిండిలో లేవు గదండీ''

అంటూ పాలే ర్లిద్దరూ యధా శక్తి ముసలాయన్ని సంతోషపెట్టేరు.



అప్పుడే క్లాసు రూం లోకి వచ్చిన విద్యార్థి టీచర్ని ప్రాధేయ పడుతూ:''టీచర్ నేను చేసిన తప్పుకు నన్ను కొట్టరు కదండీ''? అన్నాడు.

'అలా ఎప్పుడు కొట్టాను, ఇంతకీ సంగతేమిటో చెప్పు ?'

''నా హోమ్ వర్క్'' అంటూ నోట్‌బుక్‌ని టీచర్ చేతికిచ్చి సీట్లో కూర్చున్నాడు.

తన కొడుకు మంచ మెక్కటం', తన వాదనల కో ఋజువు దొరకటం, తన అభీష్టం నెరవేరటం ముసలాయన్ని సంతోషపెట్టాయనే చెప్పాలి. శ్రీరాములు నిస్సత్తువకు ముసలాయన ఒకింత తృప్తి పొందినట్లు కనిపించింది కమలకి.

అందుకే తర్వాత శ్రీరాముల్నేమీ అనలేదాయన. కాకపోతే మీసం మెలి తిప్పాడంతే.

అది మొదలు-

తర్వాత శ్రీరాముల్ని చావగొట్టబోయినంత పని చేశాడు ముసలాయన.

కుప్పల నూర్పిడీ, ధాన్యం పురి కట్టటం, రెండో పంట కూడా చేతికి రావటం అయిపోయాక శ్రీరాములు భయపడుతూనే చెప్పాడు భార్యతో.

''ఇరవయ్యో కరాలయినా కౌలు కిద్దామనుకుంటున్నాను.''

అదేదో సాధారణమయిన విషయం లాగే పట్టించుకోలేదు కమల.

''ఊఁ! మీ ఇష్టం'' అంది.

''అది నువ్వనటం కాదు మా నాన్న అనాలి. ఇంతకీ నీతో చెప్పింది నీ సలహా కోసం కాదు నువ్వెళ్లి మా నాన్నతో చెప్తావని'' అన్నాడతడు.

''అలాగే నాదేముందీ చెప్తాను'' అంది కమల

తండ్రితో ముఖాముఖీ చెప్పలేక భయపడి తన ద్వారా చెప్పిస్తున్నాడని కమలకు తెలీదు.

మధ్యాహ్నం భోజనాల సమయంలో మజ్జిగ పోస్తూ మామగారితో ఆ వార్త చెప్పింది కమల. అంతే వర్ణనాతీతమయిన భావాలు ముసలాయన మొహంలో కనిపించాయి.

షాక్ తిన్నా డాయన.

భూమికీ, భూమి స్వంతదారుకీ ఉండే సంబంధం - కన్న తల్లి నెవడికో అద్దె కిద్దాం అన్నట్లు వినపడింది. భూమిలో అంగుళం అంగుళమూ తనకు పరిచయమైనదే. పుట్టినప్పటి నుండీ దానిలో ఆడుతూ పాడుతూ ఎదిగాడు. నాగలి పట్టి దున్నాడు. తండ్రి తన కిచ్చిన దాన్ని రెండింతలు చేశాడు. పంట ఎదుగుతుంటే కన్న బిడ్డ చేతి కంది వస్తున్నట్లే కనపడేది.

అలాంటి దివాళ తన కొడుకు భూమిని సాగు చేయలేక అంత ఓర్పు నేర్పు లేక ఇంకెవడికో కౌలు కిస్తా నంటున్నాడు. ఇక తమ వంశానికి ఇదే ముగింపు అనుకోవాలా? భూమితో తమకు గల సంబంధం ముగిసిపోనుందా?

చేతి కర్ర తీసి రౌద్రంగా బయలుదేరాడు - కొడుకుని వెతుక్కుంటూ:

కొడుకుని చావకొడతా డేమో ననుకుంది కమల. ఆమె హడలిపోయింది.

అయితే కాసేపటికే, సర్దుకున్నాడాయన. మేడ ముందు చింత చెట్టు కింద పడక కుర్చీ వేసుకుని కళ్లు మూసుకుని పడుకున్నా డాయన. సాయంత్రం దాటి చీకటి పడింది. రాత్రి భోజనానికి లేపుదా మనుకొంది కమల. దగ్గరకు వెళ్ళి పిలవబోయి బెదురుగా వెను తిరిగి వచ్చింది.

ఆ రోజు రాత్రి ఏమీ తినకుండానే పడుకున్నాడు.

రెండో రోజు కూడా ఉపవాసమే. ఆయన మౌనం దుర్భరంగా ఉంది - ఇంట్లో వాళ్లందరికీ.

ఆయన గది గుమ్మం దాకా వెళ్ళి శ్రీరాములు పలకరింపుగా దగ్గాడు - మూడో రోజు ఉదయాన్నే.

అటు తిరిగి పడుకుని ఉన్నా డాయన. తల తిప్పే ప్రయత్నం చేయలేదు.

''నాన్నా! నేను... మీ కిష్టం లేకపోతే మానేస్తాను. కష్టం చేయలేక కాదు. ఏం గిట్టుబాటవుతోంది మనకి. దాని కంటే ఏదొక వ్యాపారం చేద్దామని.''

ఆయన అవునూ అనలేదు. కాదననూ లేదు. కానీ భోజనానికి మాత్రం వచ్చాడు. కొడుకుతో మాటలు లేవు. కమలతోనే ఒకటీ అరా చెప్తున్నాడు.

శ్రీరాములుకి వెసులుబాటు దొరికింది. ఏదొక వ్యాపారం చేద్దామని తిరుగుతున్నాడతడు. చిన్న తమ్ముడు మామూలుగానే తిండి సమయానికి మాత్రం ఇంటి కొచ్చి పోతున్నాడు. కమలకు ఆ ఇంటిలో, ఆ పాతబడిన మేడలో కొత్తగా వస్తోన్న మార్పులు అనుభూత మవుతున్నాయి.

మామగారి తరం అంత భూమితో ముడిపడి ఉన్న మనుషులు. కష్టమో నష్టమో అంత వ్యవసాయంలోనే. వ్యాపారం అంటే వాళ్ళకు ఏవగింపు. భూస్వామి, పెద్దరైతు, ఊరిదొర అని జనం పిలుస్తుంటే వాళ్ళకు గర్వం. ఇంట్లో పూటకు పది భోజనాలయినా పరివారం కోసం ఉండాలి. ఎప్పుడూ మందీ మార్బలంతో ఇల్లు హడావిడిగా కనిపించాలి. ఆడవాళ్ళు ఇల్లుదాటి పోగూడదు. సంవత్సరానికోసారి బయటకు వెళ్తే గొప్పే.

కమలకు కనిపిస్తున్న మార్పులకు మొదటి కారణం భర్తయితే, రెండవ కారణం మరుదులు.

చిన్నమరిది విషయం ఆమెకు అంతుపట్ట కుండా ఉంది. అతడెప్పుడూ ఇంట్లో కనిపించడు. పనివాళ్ళూ పాలేర్లూ చెప్పేదాన్ని బట్టి అతడు తన మిత్ర బృందంతో ఎవరో ఒకరి ఇంట్లో గానీ, దావిడిలోగానీ, ఏదొక సెంటర్‌లో అరుగుమీద కానీ, ఏదొక తోటలో చెట్ల కింద గానీ పేకాడుతూ ఉంటాడు. లుంగీ ఎగ్గట్టి చెరువుదగ్గర నిలబడి దారిన పోయే .పల్లెపడుచులను అబగా చూస్తూ మిత్రబృందంతో కలిసి అల్లరి చేస్తుంటాడు.

ఎక్కువగా దగ్గరలో ఉన్న పట్టణానికి పోయి బార్‌లో గడుపుతుంటాడు. మిలటరీ హొటళ్ళలో మాంసం తింటుంటాడు. అతడికి ప్రత్యేకం ఎకవుంట్‌లు ఉన్నాయి. నెలకోసారి ఇచ్చేస్తుంటాడు.

మునలాయన అతడికి నెలకింత ఇస్తాడు. ఇవ్వని రోజున ఏదొక వెండి సామాను కుదువబెట్టి డబ్బుఇడు సంపాదిస్తాడని ఆయనకు తెలును.

ఈ రకం లక్షణాలన్నీ 'దొరబిడ్డ'లకు మాత్రమే ఉంటాయనీ, జల్సా చేసినా పెళ్ళయ్యేసరికి తిన్నగా బుద్ధిగా సంసారం చేస్తుంటారనీ ఆయన అభిప్రాయం కావచ్చు. అందుకే అతడినంతగా పట్టించుకొందిలేదు.

శ్రీరాములు పొరుగూర్లో రెండు చేపల చెరువులు పాడుకొన్నాడు. చేపపిల్లల్ని అందులో వదిలి ఐదారు నెలలకు పెద్దచేపల్ని అమ్ముకోవచ్చు. అతడావనిలో ఉండి రెండురోజులకోసారి వచ్చి పోతున్నాడు.

ఓ రాత్రి పెద్దగా వెలుతురు లేని వంటింట్లో కమల మజ్జిగ చిలుకుతోంది మామగారికోసం. లాంతరు వెలుగు ఎదురుగా గోడపై ఆమె చేతి కదలికల్ని పెద్దవిగా చేస్తోంది. ఆ కవ్వం ఆమె కంటే ఎత్తుంది. దాన్ని పెద్దవాసానికి తగిలించి మధ్యలో తాడుకట్టి లాగుతూ తిప్పుతుండాలి. ఒక్కోసారి దాని బరువుకి చల్లకుండ పగిలిపోవటమూ కద్దు.


బయట కీచురాళ్ళు అరుస్తున్నాయి. మామగారు తమ మేడకి కరెంటు ఎప్పుడు పెట్టిస్తారో అందాకా తమకీ బాధలు తప్పవు కదా అనుకొంటోంది ఆమె.

చిన్నమరిది వంటింట్లోకి తొంగి చూశాడు.

'ఏం కావాలి బాబూ' అందామనుకొని ఊరుకుంది కమల. అతడితో మాటలు లేవామెకి. భోజనాల దగ్గర తప్ప.

అతడు ఆమెకి ఎడంవైపుగా వచ్చి మంచినీళ్ళ కుండలో గ్లాసు ముంచి నీళ్ళు తాగసాగేడు. గ్లాసు పైకెత్తి గొంతులో పోసుకుంటున్న అతనికి మజ్జిగ చిలుకుతున్న కమల కదలికలు అందంగా కనిపించాయి.

వేడిలో ఊపిరి అందటం కష్టమై పోతుండగా గబాలున ఆమె కడుపుపై చేయివేసి తలని ఆమె




భుజాలపై దాచుకుంటూ గొడకసాగేడతడు.

"వొదినా...వొ....కమలా.... నాకు నువ్వు కావాలి కమలా"' అనసాగేడు.

కమల డీప్ షాక్‌లో ఉంది.

"నాకు తెలును కమలా..' నీ మొగుడు అసమర్థుడు కష్మా. నీకు నేనున్నాను కష్మా. నీ కన్యాయం చేయను. ఎవరికీ తెలియనీయను'' అంటున్నాడు.

ఆ ఉన్మాద స్థితిలోనే ఉన్న కమల ఆ కవ్వాన్ని ఎత్తిపట్టి అతడి గుండెల కానించి బలమంతా పెట్టి తోసింది. అతడు వంటింటి గుమ్మంలోంచి మెట్లమీదుగా పోయి చేమంతి మొక్కల్లో పడ్డాడు. దబ్బున శబ్దమయింది.

కాసేపటికి బూతులు తిడుతూ వెళ్ళిపోతున్న అతడిని కిటికీలోంచి చూసింది. అప్పటికి కానీ చేతిలో ఉన్న కత్తిపీటని క్రింద దించలేదామె.

అయితే ఈ విషయం భర్తకు చెప్పాలా వద్దా అనేది ఆమెకు అర్ధం కాకుండాన వుంది. చివరికి చెప్పక పోవటమే మంచిదనుకుంది.

శ్రీరాములుకి ఆమె చెప్పకపోవడంతో ఈ గొడవ ఇక ముగిసిందనే అనుకున్నాడు ఆమె చిన్నమరిది.

అయితే వీళ్ళకు తెలియని విషయం ఒకటుంది. అతడిని వంటింట్లోంచి బయటకు తోస్తుండగా మునలాయన చూశాడు. ఆయనలో అగ్ని పర్వతాలు పేలాయో లేక భూకంపాలు వచ్చాయో గానీ తన వంశం తన వారసత్వం ఇలా అయిపోతోందన్న దిగులు ఆయన్ని మంచమెక్కించింది.

సింహంలా తిరిగిన వ్యక్తి హఠాత్తుగా గాయపడిన మేకలా నిశ్శబ్దమయిపోవటం అందరినీ ఆశ్చర్యపరచింది. ఆరోజు జావ తీసికెళ్ళిన కమలను చూసి లేడిలా బెదిరిపోయాడు. తనమంచంపై మూలమూలకు జరిగి దుప్పటికింద ఒదిగిపోయాడు.

అప్పుడు కమల ఘొల్లున ఏడ్చింది.

తన తండ్రిని చూసి కూడా అంత బాధపడనిది కుమిలి కుమిలి ఏడ్చింది.

* * * * * * *

కమల పెద్దమరిది తన ఎంబియే చదువు పూర్తి చేసుకుని దిగ్విజయంగా తిరిగి వచ్చాడు. ఒంటరిగా కాదు. జంటగా.

బాబ్డ్‌హెయిర్‌తో సన్నగా పొడవుగా తెల్లగా ఉన్న ఆశారాణి అనే అమ్మాయిని కూడా తనవెంట పెద్దమేడకు తరలించుకొచ్చాడు. ఆమె ఎవరో ఓ పెద్ద సారా కాంట్రాక్టరు గారి అమ్మాయట. తన కాలేజ్‌లోనే చదువుతోందట. పెద్దమేడ చూద్దామని కుతూహల పడిందట. అందుకనట పల్లెలెట్లా ఉంటాయో తెలీని కాన్వెంటు చదువు చదివిందట. పొలాలు చూపిద్దామని కూడానట. ఇంకే ఉద్దేశ్యమూ లేదట. గట్టిగా అడిగితే కాదనలేదట. వాళ్ళవాళ్ళయితే తనని చూసి ఒప్పుకున్నారట. ఇంకా మందే ఆలస్యంట.

శ్రీరాములు ఆ కాబోయే మరదలికి అతిధి మర్యాదలు చేశాడు.

సాయంత్రం పెద్దమేడ నీడ ఆవరణంతా పరుచుకోగా నాలుగు కుర్చీలు వేసుకుని శ్రీరాములూ, పెద్దతమ్ముడూ, ఆశారాణీ కూర్చున్నారు. మూలగా చావిట్లోంచి మువ్వల చప్పుడు వినవస్తోంది. గేదెలు ఎద్దులూ తలలూపుతూ గడ్డి తింటున్నాయి.

ఆశారాణి తలెత్తి చూసింది.

పెద్దమేడ... సున్నం వానజల్లులకు కొట్టుకుపోవటంచేత తాటిచెట్టంత నల్లని చారికలు పిట్టగోడ నుంచీ నేలదాకా వ్యాపించి ఉన్నాయి. అక్కడక్కడా గోడల సందుల్లో ఏవేవో మొక్కలు పెరుగుతున్నాయి. మొత్తానికా మేడ మేకప్ చెదిరిపోయిన మునలి మహారాజు వేషగాడిలో అనిపించింది.

ఇంతలో మునలాయన కర్ర సాయంతో వరండా వరకూ వచ్చి స్తంభానికానుకొని నుంచున్నాడు. వెలిసిపోయిన కర్టెన్లముందు అలసిపోయిన పాత్రధారిలా...

"పూర్ క్రీచర్''

ఆమె కాబోయే భర్త ఉలిక్కిపడ్డాడు.

"ఎవర్నీ'' అన్నాడు.

ఆమె చెప్పేలోపే శ్రీరాములు తను కొత్తగా ప్రారంభించిన చేపలవ్యాపారం సంగతి చెప్పాడు. అంచేత ఆ విషయం మరుగున పడింది. వ్యాపార వివరాలు ఆసక్తిగా అడిగి తెలుసుకున్నాడు తమ్ముడు.

అప్పుడు వ్యాపార రహస్యాన్ని విడమరచి చెప్పాడు.

"చూడన్నయ్యా కష్టే ఫలి. నిజాయితీ వగైరాలు ఉత్తి గాలి మాటలు. మా చదువే తీసుకో బిజినెస్ మేనేజ్‌మెంట్. మూడేళ్ళ చదువులో మేం నేర్చుకుంది సున్న. వ్యాపార స్వభావం మనదేశంలో

ఎలా ఉందో మా చదువు లేమీ చెప్పవు. స్వానుభవంతో నేర్చుకోవల్సిందే.

ఉత్పాదక పరిశ్రమల్లో లాభాలేమీ ఉండవు: బోల్టులు నట్టులు తయారు చేసే పరిశ్రమ పెట్టు. రెండు నెలల్లో దివాళా తీస్తావు. ఎందుకూ నీకు ముడి సరకుండదు. అదంత మల్టీ నేషనల్ కంపెనీల కెగుమతి అయిపోతుంది. చచ్చీ చెడీ తెచ్చేవే అనుకో నీకు మార్కెట్టుండదు.

అలా క్కాక ఓ సారా కాంట్రాక్టు తీసుకో. కోట్ల రూపాయలు మిగుల్తాయి. ఒక సినిమా తీయి లక్షలు మిగుల్తాయి. ఓ చిట్‌ఫండ్ కంపెనీ పెట్టు. ఇవన్నీ అనుత్పాదక పరిశ్రమలు. సరిగ్గా చెప్పాలంటే వనికిమాలినవి. మన దేశ పరిస్థితిని బట్టి ఇవే మంచిది మనకి. కార్మికుడి కంటే కమీషన్ ఏజెంటుకే మిగిలే రోజులన్న మాట ఇవి. అంచేత నీకు రాసిస్తాను. నీ చేపలు హుష్‌మని పిట్టల్లా ఎగిరిపోకపోతే చూడు.''

అంటూ గంటకు పైగా తన అనుభవ సారాన్ని పిండి పిండి అన్నకు జ్ఞాన బోధ చేశాడు.

శ్రీరాములు చెవులు దోరపెట్టుకువిన్నాడు. తమ్ముడు ప్రదర్శించిన విశ్వరూపం అతడిని వివశుడిని చేసింది. అతడికేదో అర్థమవుతోంది. గతిస్తున్న తరానికి తన తండ్రి ప్రతీక. భూస్వామిగా విఫలమవుతోన్న దశలో ఉన్నాడాయన. రాబోయే తరానికి తన తమ్ముడు ప్రతీక. బ్రతక నేర్చిన తనం, లాభాల వేటలో నైతిక విలువలకి తిలోదకాలివ్వగల్గిన తనం తన తమ్ముడు తరానికి ఉగ్గుపాలతో అందింది.

తనో?

అటూ ఇటూ కాని యుగ సంధిలో ఉన్నాడు.

ఇంకా ఏదీ తేల్చుకోలేని తనం. అగమ్యగోచరం. చివరకు తానెక్కడ తేలతాడో?

తన సంగతెలా ఉన్నా తమ్ముడి గురించయితే స్పష్టంగా చెప్పగలడు. వాడికి ఉజ్వలమయిన భవిష్యత్తు ఉంది. అతడికి కాబోయే మామ ద్వారా ఎలైగానా పైకి పాకగలడు.

* * *

పెళ్లి -

ఆశాదేవి బంధువర్గం అంత జీపులూ, మారుతీకార్లూ, ట్రాక్టర్ల మీద వచ్చేరు. ఇద్దరు ఎమ్మెల్యేలూ, ఒక మంత్రి కూడా పెళ్లికి వచ్చి దంపతుల్ని ఆశీర్వదించారు. ఎమ్మెల్యేలకీ, మంత్రివర్యుడికీ స్టెన్‌గన్‌లతో ఎస్కార్టు వచ్చింది. పెళ్లికి వచ్చిన పల్లె జనం అంత భీతవహులై పోయారు.

పెళ్లిలో మునలాయన్ని పట్టించుకున్న వాళ్లే లేరు.

ఒక మూల గదిలో నవ్వారు మంచం వేసి పడుకోబెట్టారు. కమలే ఆయన అవసరాలు చూసింది.



శాస్త్రి: మొన్న నేను ఓ హొటల్లో భోంచేసి చేయి కడుక్కుంటూ ఉంటే, సర్వరు గోడకున్న కోటు తెచ్చి నాకు స్వయంగా తొడిగినందుకు 10 రూపాయలు ఇచ్చాను.
రంగా: దానికి 10 రూపాయలు ఇవ్వాలా?
శాస్త్రి: ఇవ్వాలి, ఎందుకంటే ఆ కోటు నాది కాదు మరి.

జి.రుక్మిణీ దేవి

ఆమెని ఆశ్చర్యపరిచిన సంగతి ఒటుంది.

తన రెండో మరిది ఈ పెళ్లికి రాకపోవటం.

పెళ్లి కొచ్చిన ముఖ్యుల్లో గుసగుసలూ, నిగూఢాభినయాలూ సాగిపోతున్నాయి. ముఖ్యంగా ఆశాదేవి తరవు బందువుల్లో ఒక కలవరాన్ని గమనించిందామె.

భర్తనైనా అడిగి విషయం తెలుసుకోవాలని చాలా సేపటి నుంచీ ప్రయత్నిస్తోందామె. అతడు హడావిడిగా తిరుగుతూ దొరకటం లేదు.

పెళ్లి కొడుకుగా అలంకరించుకొన్న తమ్ముడితో శ్రీరాములు చెప్పాడు.

"నువ్వంది నిజమేరా? చేపలన్నీ ఎగిరిపోయాయి. చాలా చోట్ల వరద ముంపుకి చెరువులన్నీ మునిగిపోయాయి. చేపలు పిట్టల్లాగే ఎగిరిపోయాయి. మనకేమో కొన్న నాథుడే లేడు. డిమాండు పెరిగి రేటు పెరగాలా అలాంటిది కాంట్రాక్టర్లెవరూ మన చేపలు కొనేందుకు ఇంతవరకూ రానే లేదు.''

పెళ్లికొడుకు విజయగర్వంతో నవ్వాడు.

''ఇదంత కాంట్రాక్టర్లు ఓ కట్టు మీద నిలబడి చేసిందే. వాళ్లు వేగిర పడలేదనుకో నీలాంటి వాళ్లకి ఠారుపుట్టి అయిన కాడికి అమ్మేస్తారు కదా! మా బావమరిది స్వయంగా కాంట్రాక్టరు. నీ చేపల చెరువుని ఆయన కొదిలిపెట్టు. ఆయనే చూసుకుంటాడు''

"వాట్ ఏమాత్రం బావుండని చీరల్ని ఎలా అమ్మేశావ్" ఆశ్చర్యంగా అడిగాడు మేనేజర్ సేల్స్‌మేన్‌ని.

"సామాన్య గృహిణులు కొనలేని చీరలని బోర్డు పెట్టాను సార్, అంతే!" ఎగబడి మరీ కొనుక్కెళ్ళారు.

ఎమ్మార్

రాణి: మీ ఆయన పెళ్ళయిన పదిహేను రోజులకే ఎలా చనిపోయారే?

రాధ: 'ఆకలుండదు, దాహముండదు నిన్ను చూస్తుంటే" అనేవారు. అందుకని నేనొక్కదాన్నే వండుకుని తినేదాన్ని..

జి.వినోద

శ్రీరాములుకి తను వ్యాపారంలో కూడా చేతకాని వాడని అర్థమయింది.

ఈ సమాజంలో తన స్థానమేమిటో అతడికి అర్థం కాలేదు.

ఇంతలో కమల పిలుపు వినవడి అర్థం కాని స్థితిలోనే ఆమె దగ్గరకు వెళ్లాడు.

"మీ తమ్ముడి సంగతేంటండీ'' అందరూ ఏదేదో అంటున్నారు'' అందామె.

తన రెండో తమ్ముడి మాట వినగానే శ్రీరాములుకి మత్తు వదిలింది.

కమల చేతులు పట్టుకొని గబగబా మునలాయన గదిలోకి లాక్కుపోయాడు. మంచం మీద పడుకుని ఉన్న ఆయన్ని తట్టి లేపాడు.

''ఏవయ్యో నీ మూడో కొడుకు నిర్వాకం విన్నావా'' అరిచాడు శ్రీరాములు.

''ఊరుకోండి మునలాయన్తో...'' అనబోయింది కమల.

''నువ్వు నోర్ముయ్. ఏవయ్యా! నీ రెండో కొడుకు పెళ్లి చేసుకుంటున్నాడా. నీ వియ్యంకుడు పెద్ద సారా కాంట్రాక్టరు. నీ మూడో కొడుకేమో.. వినూ.. వాడు... సారా తాగొద్దనే 'వాళ్ల'తో తురుగుతున్నాడట. వాడికోసం పోలీసులు వెతుకుతునారు. వాడు హాస్టల్లోంచి పారిపోయాడంట. కనిపిస్తే కుక్కని కాల్చినట్టు...''

ఇంకేదో చెప్తున్నాడు.

మునలాయనలో చిట్టచివరి విస్ఫోటనం జరిగింది. ఆయన శరీరం ఆకులా ఒక్కసారి కదిలిపోయింది. కళ్లలో ఒక భయానకమైన భావం.

కమల నోటికడ్డంగా చేయి పెట్టుకుంది. శ్రీరాములు అదేమీ గమనించనట్లు చెప్తూనే ఉన్నాడు.

''భూముల్ని పంచుతట్ట. కూలీలు, రైతులూ ఏకమై మిగులు భూములు పంచుకోవాలట. మనూళ్లో కూడా సంఘాలేవో మొదలు పెట్టాడు. ఊరికేదో, కాదు .. మన ఇంటికేదో శని దాపురించింది.''

చెప్తూన్న శ్రీరాములు నోరు తెరుచుకుంది ఆశ్చర్యంతో. మంచమ్మీద మునలాయన కట్టెలా మారి చాలా సేపయింది - అప్పటికే.

* * *

శవాన్ని తీసుకుని పెళ్లి వారంత పెద్ద మేడకు తిరిగి వచ్చారు.

గుర్రబ్బండిలోంచి గేటు దగ్గర దిగింది కమల. గేటు కటూ ఇటూ పెట్రోమాక్సు లైట్లు పట్టుకుని ఇద్దరు పాలేర్లు నుంచున్నారు.

రాత్రి ఏడవుతోంది.

ఆకాశంలో చీకటి చిక్కబడుతోంది. ఇంకా మిగిలి ఉన్న వెలుతురులో ఆ పెద్దమేడ, ఆ పురాతన కట్టడం... కమలకి రాక్షస ప్రాకారంలా కనిపించింది. పెద్ద రాక్షసుడెవరో కూర్చుని తనను రమ్మని ఆహ్వానిస్తున్నట్లు అనిపించింది.

అప్రయత్నంగా కమల 'కెవ్వ'న అరిచింది.